నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 01 మార్చి 2025 | పేజీలు 8

## విధులకు సైకిల్‌పై..

ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగస్తులు 'గో గ్రీన్ ఇనియేషటివ్'లో భాగంగా వారంలో ఒకరోజు మాత్రమే సైకిల్‌పై విధులకు హాజరయ్యే కార్యక్రమం ప్రారంభమై సంవత్సరం పూర్తయింది. ఈ విషయాన్ని ఏపీ జెన్కో అధికారులు శుక్రవారం విలేకరులకు తెలియజేశారు. చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ ప్రక్రియను ఆదర్శంగా తీసుకున్న కొంత మంది ఉద్యోగస్తులు ప్రతిరోజు సైకిల్‌పై విధులకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవిధంగా వస్తున్న ఉద్యోగస్తులను ప్రాజెక్టు యాజమాన్యం అభినందించింది.



ఆంధ్రప్రదేశ్ గతినే మార్చే

## అద్భుతమైన బడ్జెట్

- వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- గ్రామీణాభి అధిక ప్రాధాన్యత
- తొలిసారిగా తెలుగు భాష పరిరక్షణకు బడ్జెట్‌లో కేటాయింపులు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025 - 26 బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటామన్న ఎన్నికల నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో అమలు చేసి చూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారన్నారు. బీసీల సంక్షేమానికి సబ్‌ప్లాన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల

-మిగతా 2లో



- పరీక్షా కేంద్రాల్లో పూర్తయిన ఏర్పాట్లు
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

"జిల్లాలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో విద్యాశాఖ అధికారులు ఆయా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఆటంకాలు చవిచూడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగు సీసీ కెమెరాలతో పాటు 144 సెక్షన్ కూడా విధిస్తున్నట్లు తెలుపుతున్నారు. అందుకు సంబంధిం చి తగు అధికారులను నియమించి గట్టి భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలుస్తోంది."

- వివరాల్లోకెళ్తే..

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

జిల్లాలో 79 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అందులో జూనియర్ ఇంటర్‌కు సంబంధించి 28,176, సీనియర్ ఇంటర్‌కు సంబంధించి 25,024 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే 79 పరీక్షా కేంద్రాల్లో 12 పరీక్షా కేంద్రాలు సమస్యాత్మక కేంద్రాలుగా విద్యాశాఖ అధికారులు గుర్తించారు. ఈ కేంద్రాలకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అరగంట ముందు మాత్రమే ప్రశ్నా పత్రాలు పరీక్ష కేంద్రాలకు వెళ్తాయి. పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అందువలన విద్యార్థులు 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచిస్తున్నారు.

### పర్యవేక్షణ ఇలా..

జిల్లాలోని 79 పరీక్షా కేంద్రాలకు సంబంధించి 1400 మంది అధికారులను

-మిగతా 2లో

ఇది ప్రజల

## ఆకాంక్షల బడ్జెట్

- కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉంది
- అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తి స్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ. 3.22 లక్షల కోట్లతో అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం

-మిగతా 2లో

కూటమి ప్రభుత్వ బడ్జెట్‌లో

## సామాన్య ప్రజలకు మొండిచేయి

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కూటమి ప్రభుత్వంలో బడ్జెట్‌లో సామాన్యులకు మొండిచేయి మిగిలిచ్చారని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం గుంటూరు శాసనమండలి ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యులతో అయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారని విమర్శించారు. 2019లో జగన్ మొదటి కాబినెట్‌లోనే ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారని కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని, ఇంత వరకు నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌లో ఐఆర్ ప్రకటిస్తారని, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురు చూశారు. కానీ ఎక్కడ దానిపై ప్రస్తావన లేదన్నారు. నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు.
నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిపై

-మిగతా 2లో

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నేషనల్ యూత్ ఫెస్టివల్-2025

## గోడ ప్రతుల ఆవిష్కరణ



వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 గోడ ప్రతులను వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ 2025ను జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువ కేంద్రం, నెల్లూరుకు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. నేషనల్ యూత్ పార్లమెంట్ 2025 యువతకు ఆలోచనల పంచుకోలకు, దేశాభివృద్ధిపై తమ ప్రణాళికలను తెలియజేయడానికి మంచి వేదికగా మారుతుందని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 'మై భారత' పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని, 'వికసిత్ భారత్'పై

-మిగతా 2లో

## అల్లీపురం డంపింగ్ యార్డ్ వ్యర్థాల నిర్వహణ పనులను పర్యవేక్షించిన

# మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక అల్లీపురం డంపింగ్ యార్డును మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం సందర్శించి వ్యర్థాల నిర్వహణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అల్లీపురం డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కొంత మేరకు దెబ్బతిని కూలిపోయున్నందున, శిథిలమైన చోట అవసరమైన మేరకు గోడను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి చెత్త సేకరణ వాహనాల ద్వారా ఇంటింటి నుంచి సేకరిస్తున్న వ్యర్థాలను అల్లీపురంలోని డంపింగ్ యార్డ్‌కు ప్రతిరోజు తరలిస్తారని తెలిపారు. నెల్లూరు నగరంలోని అన్ని డివిజన్ల నుండి తడి - పొడి వ్యర్థాలను విడివిడిగా సేకరించి ప్రతిరోజు దాదాపు 300 టన్నుల వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కు తరలించి అక్కడినుంచి దొంతాలి యార్డుకు తరలిస్తారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పారిశుద్య పనుల నిర్వహణ మీద ప్రత్యేక దృష్టి సారించి, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పారిశుద్య పనులకు నిధులు కేటాయించారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని మేయర్ తెలియజేశారు. అదేవిధంగా వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కు తరలించే క్రమంలో వాహనాలపై తప్పనిసరిగా వలలను కప్పి ఉంచి వ్యర్థాలు రోడ్లపై పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి మేయర్ సూచించారు. డంపింగ్ యార్డ్ ప్రవేశంలో వాహనాలు ప్రణాళికబద్ధంగా రవాణా అయ్యేలా జాగ్రత్తలు తీసుకొని, ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉదయం 7 నుంచి పెన్షన్ల పంపిణీని ప్రారంభించండి

### నిర్దేశించిన సర్వేలలో ప్రతి ఒక్క వార్డు కార్యదర్శి పాల్గొనాలి : అదనపు కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఒక్క వార్డు సచివాలయ పరిధిలో నేటి ఉదయం 7 గంటల నుంచి ప్రారంభించాలని అదనపు కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం వార్డు సచివాలయ కార్యదర్శులు, జోనల్ ఇన్చార్జిలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క పెన్షన్ దారుని సహృదయంగా స్వాగతించి, ముఖ్యమంత్రి మాట్లాడిన 20 సెకండ్ల మెసేజ్‌ను వారికి వినిపించాలని సూచించారు. ఐవిఆర్ ఫోన్ కాల్ ద్వారా పెన్షన్‌దారుల అభిప్రాయ సేకరణలో వారు తెలియజేసే సంతృప్తి స్థాయిని పరిగణలోకి తీసుకుంటారని, కావున పెన్షన్ లబ్ధిదారులతో వినయపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. 26 మంది జోనల్ ఇన్చార్జీలు తమకు కేటాయించిన సచివాలయాలలో ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభమయ్యేలా ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. 300 మీటర్ల దూరానికి పైన ఉన్న గృహాలకు చేరుకోలేని కారణాలను యాప్‌లో ఎంచుకొని అప్లోడ్ చేయాలని సూచించారు. పెన్షన్ యాప్ కొత్తగా అప్డేట్ అయి ఉన్నందున ప్రతి ఒక్కరు యాప్ ను అప్డేట్ చేసుకుని పంపిణీ ప్రక్రియలో పాల్గొనాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం విభాగం ఆధ్వర్యంలో వార్డు సచివాలయ కార్యదర్శులకు నిర్దేశించిన వివిధ రకాల సర్వేలను తప్పనిసరిగా ప్రతి ఒక్క వార్డు సచివాలయ కార్యదర్శి విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. డప్పు కళాకారుల వివరాలను వెల్ఫేర్ కార్యదర్శులు ప్రత్యేకంగా సేకరించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయాలని సూచించారు.

సర్వే నిర్వ హణలో ప్రతి ఒక్క కార్యదర్శి గడపగడపకు తిరిగి సర్వే ఆవశ్యకతను ప్రజలకు వివరించి సమగ్రమైన వివరాలను సేకరించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మొండిచేయి

*(మొదటి పేజీ తరువాయి)*

కేటాయింపులు లేవని తెలిపారు. విద్యార్థులకు గత ఏడాదికి సంబంధించి మూడు క్వార్టర్ల బకాయిలను కూడా చెల్లించలేదు. ఇప్పటి వరకు ఆరు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రం అప్పుల పాలైందని గత ప్రభుత్వంపై నిందలు వేశారు. ఈ రోజు బడ్జెట్‌లో జగన్ 2023-24లో కేవలం రూ.79 వేల కోట్లు మాత్రమే అప్పులు తీసుకువచ్చారని రాశారు. అన్ని పథకాలు అమలు చేసిన తరువాత కూడా చేసిన అప్పుడు తక్కువన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు గానూ ఏ పథకాన్ని అమలు చేయకుండానే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్లు అప్పులు చేస్తామని, గత ఏడాది రూ.98,576 కోట్లు అప్పులు చేశామని బడ్జెట్‌లో ప్రకటించారు. బడ్జెట్‌లోని డొల్లతనంపై సభలో నిలదీస్తా మని చెప్పారు. 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతామని, రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పామన్నారు. 19 మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. 3వ తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నామని చెప్పారు. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో



ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోంది. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామా లు చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలను కూడా సమర్పిస్తా మన్నారు. ఈ ఘటనలపై మీడియాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందజేస్తామన్నారు. రెండు రోజుల్లో రాజీనామా చేయాలంటూ ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాల ని, వీసీలపై దాడులకు తెగబడిన వారికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చారని చెప్పారు.

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నేషనల్ యూత్ ఫెస్టివల్-2025 గోడ ప్రతుల ఆవిష్కరణ

*(మొదటి పేజీ తరువాయి)*

ఒక నిమిషం నిడివి గల వీడియోను చిత్రీకరించి అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ పోటీ ద్వారా ఎంపికైన 150 మందికి 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' అనే అంశంపై మూడు లేదా నాలుగు నిమిషాల పాటు ప్రసంగించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. అనంతరం ఐదు గురు నిపుణుల జ్యూరీ ప్యానెల్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మందిని రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంట్‌కు ఎంపిక చేస్తుందని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో తమ ఆలోచనలు వెల్లడించే అవకాశం లభిస్తుందని వైస్ ఛాన్సలర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్‌బి సాయినాథ్, డాక్టర్ పివి. సుబ్బారెడ్డి, పీఆర్ఓ డాక్టర్ నీలమణికంఠ పాల్గొన్నారు.

## ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్

*(మొదటి పేజీ తరువాయి)*

పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ రూ.48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాది మంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ద్వారా బడ్జెట్‌లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని, ఆరోగ్యశాఖకు రూ.19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్‌లో రూ.13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

## ఆంధ్రప్రదేశ్ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

*(మొదటి పేజీ తరువాయి)*

అభివృద్ధికి బాటలు వేశారని ఆమె ప్రశంశించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్లు కేటాయించడంపై ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అభినందించారు. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలకు పెద్దపీట వేస్తూనే మరో వైపు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి బాటలు వేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేసేన బడ్జెట్ అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెం నాయుడులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

*(మొదటి పేజీ తరువాయి)*

నియమించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా హైపవర్ కమిటీని కూడా ఏర్పాటు చేసి పర్యవేక్షణలో భాగంగా నియమించారు. అలాగే హైపవర్ కమిటీతో పాటుగా జిల్లా పరీక్షల కమిటీ, 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 5 సిట్టింగ్స్ స్క్వాడ్లులను కూడా నియమించారు. పరీక్షా కేంద్రానికి చేరుకునే విద్యార్థులు ఆలస్యం చేసిన ఐదు నిమిషాల వరకు ఆ పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ అనుమతితో లోపలికి రావచ్చు.

### మర్రిపాడు పరీక్షా కేంద్రంలో..




మర్రిపాడు పరీక్షా కేంద్రంలో 248 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ విజయలక్ష్మి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ శ్రీహరి తెలిపారు. అందులో జనరల్ 208, ఒకేషనల్ 40 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో మర్రిపాడు జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటుగా నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు, అనంత సాగరం మండలం నుంచి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు.

# శివరాత్రి తిరునాళ్లలో భక్తులకు సేవలకు బహుమతులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శివరాత్రి సందర్భంగా మొగిలిచర్ల, లింగసముద్రం క్షేత్రములకు కావలి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా, కావలి డిపో సిబ్బంది విశేషకృషి చేసి కిలోమీటర్‌కు 54.19 రూపాయలు ఆదాయం, బస్సుకు 105 సీట్ల భర్తీ శాతం సాధించరని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే 3శాతం అదనంగా సీట్ల భర్తీ సాధించడం జరిగిందని, దీని కొరకు కావలి డిపో నందు 25 బస్సులకు సర్వీసు చేసిన కండక్టర్లు డ్రైవర్లు, వాలంటీర్లకు, సహకరించిన ట్రాఫిక్, మెకానికల్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బందికి, యూనియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయజేస్తున్నానని అయన అన్నారు. ఈ సందర్భంగా ఆదాయం, సీట్ల భర్తీలో మొదటి స్థానం సాధించిన కండక్టర్ పి శ్రీనివాస్, డ్రైవర్ ఎస్కే జలీల్, ద్వితీయ స్థానం సాధించిన కండక్టర్ కె.రాం ప్రసాద్, డ్రైవర్ బి.కోదండయ్య తృతీయ స్థానం సాధించిన కండక్టర్ వై.శేఖర్ డ్రైవర్ ఎం.శ్రీనివాసులులకు నగదు బహుమతులు అందజేశారు.



ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.కల్పనా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్కే ఖాదర్ మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

# విజేత స్కూల్‌లో 'సైన్స్ డే వేడుకలు'

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరు ఎంఈఓ జి.రేణుక ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ.. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని రామన్ ఎఫెక్టు కనిపెట్టిన చంద్రశేఖర వెంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు, ఫిబ్రవరి 28 దీంతో ఆరోజునే 'నేషనల్ సైన్స్ డే'గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించిందని, భారత గడ్డపైనే చదువుకుని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్స్ లో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేథావి 'రామన్' ఆమె తెలిపారు. తరువాత విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్ట్ మోడల్స్‌ను చూసి వాటి గురించి ప్రశ్నలు అడిగి వివరంగా తెలుసుకుని విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్సు మోడల్స్ చూసి ఆకర్షనీయంగా ఉన్నాయని తెలిపి సర్టిఫికేట్స్ ఎంఈఓ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని వినియోగించుకోండి : తహసిల్దార్

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ, అనాదిన భూముల్లో 150 నుంచి 300 చదరపు గజాలు ఇల్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం జీవో నెంబర్ 30ద్వారా భూముల క్రమబద్దీకరణ చేస్తున్నట్లు సీతారామపురం తహసీల్దార్ పి.వి. కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటన తెలిపారు. తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి భూమి విలువలో 15 శాతం మినహాయింపు సౌకర్యం కల్పించి 50శాతం తగ్గింపులో రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 16-10-2019 ముందు ఇంటి వసతి లేకుండా అనాదికారకంగా ప్రభుత్వ భూముల్లో, స్థలాల్లో ఎటువంటి ఆక్షేపనలు లేని భూముల్లో 150 నుండి 300 చదరపు గజాలలో ఇల్లు నిర్మించుకొని ఉంటే అటువంటి వారు మీ దగ్గరలోని సచివాలయం, ఆన్‌లైన్, ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే తెల్లరేషన్ కార్డు కలిగిన వారైతే ప్రభుత్వ భూమి విలువ ఎంత ఉంటే అందులో 15శాతం రాయితీ వర్తింపచేసి రిజిస్ట్రేషన్ ఫీజులో 50శాతం తగ్గింపులో రిజిస్ట్రేషన్ చేయించి వారికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు. అలాగే పింక్ రేషన్ కార్డు కలిగిన వారు ఆక్రమించుకొని నిర్మించుకొని ఉంటే 301 నుంచి 450 చదరపు ఇల్లుకు భూమి విలువ రెండు వందల శాతం చాలాన రూపంలో డబ్బులు చెల్లించి 50శాతం రిజిస్ట్రేషన్ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేయించిన వారికి పత్రాలు అందజేస్తామని ఈ అవకాశాన్ని బిపియల్ కేటగిరీ ఏబిపియల్ కేటగిరీ వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశం 31-12-2025 వరకే ఉంటుందని తెలిపారు. వివరాల కోసం రెవెన్యూ కార్యాలయానికి వచ్చి తనని సంప్రదించాలని కోరారు.



# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రం చీఫ్ ఎస్కేఎం రెహమాన్ తెలిపారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఇన్విజిరేటర్లకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి రోజు శనివారం 208 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఉదయం 8గంటల 45 నిమిషాల కల్లా విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రం లోకి రావాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు రూములు, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సిద్ధం చేశామని, పరీక్షా కేంద్రం ప్రాంగణంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫీసర్ మహేష్, ఎం.ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈఐఎల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతమైన పంటపాలెం గ్రామంలో ఉచిత క్యాన్సర్ అవగాహన వైద్య శిబిరం ఏర్పాటు అయింది. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, మండల టీడీపీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు సామాజిక సేవా కార్యక్రమాల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, నోటి, రొమ్ము గర్భాశయం ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు నిర్వహణ జరిగింది. హెూమీబాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్టు ఉద్యోగులు, హెూమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. 82 మంది కి క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 5మందికి తదుపరి వైద్య పరీక్షలు



అవసరమైనందున జిల్లాప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లనట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో సంక్షేమానికి పెద్దపీట

● రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించారని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చంచల్ బాబు యాదవ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఈరోజు అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల అన్ని ప్రాంతాల సంక్షేమానికి పెద్దపీట వేసింది ముఖ్యంగా బలహీనంగా సంక్షేమానికి 47 వేల కోట్ల 457 మంజూరు చేయడం బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం అలాగే ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి 28 వేల కోట్ల కేటాయించడం అభినందనీయం అప్పుల్లో ఉన్న రాష్ట్రంలోనికి జగన్మోహన్‌రెడ్డి చేసిన అప్పులకు రాష్ట్రం చంద్రబాబు నాయుడు సంక్షేమం వైపు నడిపిస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా బడ్జెట్లో నిధులు కేటాయించడం ఈ బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ గా అభివర్ణిస్తున్నాము అలాగే ఎన్నికల్లో వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం మంచి పరిణామం అన్నారు.



# న్యాయవాదులు విధుల బహిష్కరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** న్యాయవాదుల భవిష్యత్‌కు విఘాతం కలిగించే చట్టాలను రద్దుచేయాలని ఆత్మకూరు న్యాయవాదులు డిమాండ్ చేశారు. బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వారు విధులను బహిష్కరించారు. కోర్టు ముంగిట వారు నినాదాలు చేస్తూ తమ నిరసన తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టసవరణ బిల్లుద్వారా న్యాయవాద వృత్తిలో ఉన్న తమకు ఇబ్బందికల్గించే విధంగా ఉన్నందున రాష్ట్ర బార్‌కౌన్సిల్ పిలుపుమేరకు నిరసన తెలిపామన్నారు. గత మూడు రోజులుగా తాము విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు. న్యాయవాదుల స్వేచ్ఛకు భంగం కలిగేలా ఉన్న చట్టాలను రద్దుచేయాలని, తమకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన చట్టం వలన భారతదేశంలో విదేశీకంపెనీలకు ఇక్కడ ప్రాక్టీస్ కల్పించే అవకాశం ఇచ్చి పలుకేసులను వారే వాదించేలా చేసినందున తాము నష్టపోతామని, ఈచట్టాన్ని రద్దుపరచాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శిరాజుద్దీన్, కార్యదర్శి రసూల్, న్యాయవాదులు ఎల్.వి.రమణయ్య, షేక్ నజీర్, కె.వి.శేషారెడ్డి, ఐ.మాల్యాద్రి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సంతాన లక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసిన శ్రీ సంతాన లక్ష్మీ అమ్మవారి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతి పాత్రమైన శుక్రవారం సందర్భంగా భక్తులు వేకువజామునుండ ఆలయానికి చేరుకునిస్వామి వార్లకు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# శ్రీసాయి ఇంగ్లీష్ మీడియంలో జాతీయ సైన్స్ దినోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీసాయి పాఠశాల కరస్పాండెంట్ అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా, చక్కగా నిర్వహించారు. విద్యార్థులు పల్లె ప్రాంతపు వారు అయినప్పటికీ కరస్పాండెంట్ అనుభవ ర్యాలీ అయిన అయ్యలరెడ్డి మార్గదర్శకంలో సైన్స్ కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా ప్రదర్శించడం జరిగిందని, పట్టణము గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వాటర్ ప్యూరిఫై నిర్మాణాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలనే కార్యక్రమాన్ని ఐదవ తరగతి విద్యార్థిని సాయి రిషిత ఆకాశ గగనాన చంద్రయన్ నమూనాను ఆరో తరగతి విద్యార్థి హర్ష వర్ధన్, ప్రకృతి ఆకర్షణ తెలియజేస్తూ మరొకరు భూగర్భ, ఉష్ణ మార్పులతో సంభవించు వాల్కేనో నమూనాను ఏడవ తరగతి విద్యార్థి మనస్వి, ఆస్ట్రో ఫిజిక్స్ సంబంధించిన సోలార్ వ్యవస్థ యొక్క నమూనాను అలాగే ఏడో తరగతి విద్యార్థిని దీక్ష, ఇలాగే అనేకమంది అనేక రకాలైన సైన్స్ నమూనాలను దర్శించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని ప్రజలకు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సి.హెచ్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సైన్స్ దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు. అలాగే కరస్పాండెంట్ అయ్యలరెడ్డి సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను, సివి రామన్ చేసిన ప్రయోగాలను వారి ఫలితాలను వివరించారు. అనంతరం సైన్స్ దినోత్సవంలో నైపుణ్యతను ప్రదర్శించి బహుమతుల్లో పొందిన విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల్లో మంచి ప్రేరణ కలిగించి వారికి సృజనాత్మక సందేశాన్ని అందించి నా అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ అభినందించారు.

# ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ ఎక్స్‌ఫో 2కే25



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని ఫిబ్రవరి 27, 28 తేదీలలో కళాశాలలో సైన్స్ ఎక్స్‌ఫో 2కె25 పేరుతో భారీ ఎత్తున సైన్స్ ప్రాజెక్టును ప్రదర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి అటల్ టింకరింగ్ స్కూల్స్ అయిన కొడవలూరు మండలం చంద్రశేఖరపురంలో గల ఏకలవ్య మోడల్ స్కూల్, అలాగే జడ్పీ హైస్కూల్స్ అయిన కొండ బిట్రగుంట, జలదంకి స్కూల్ల విద్యార్థిని విద్యార్థులు, ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని ఆ స్కూల్స్‌లో చదువుతున్న ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు రకరకాల ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగిందని, అందర్నీ అబ్బురుపరచటం, ఆనంద పరచటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ కన్జర్వేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ సిస్టం, పంబన్ బ్రిడ్జ్ టైప్, జీబ్రా క్రాసింగ్ రోడ్స్, ప్రెగ్నెంట్ సమయంలో బేబీ గ్రోత్ అంచనా వేయుట వంటి చాలా ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. అనంతరం సాయంత్రం వలెడిక్టరీ కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్‌ల నుంచి అటల్ టింకరింగ్ కోఆర్డినేటర్స్, హెడ్మాస్టర్స్ ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్‌కు వాళ్ల విద్యార్థుల తరఫున విచ్చేసి బహుమతులు కూడా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్‌వి రమణారెడ్డి, సైన్స్ ఎక్స్పో 2కె25 కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, ఇన్‌ఛార్జ్, అన్ని విభాగాలు అధిపతులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

## జాయింట్ కలెక్టర్ కార్తిక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించు కొవలసిందిగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు. ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనుకూలంగా జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు రూరల్ మండలం కలివేళిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సదుపాయాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు, సరిపోవు గోతపు సంచులు, హమాలీలు తదితర విషయాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా కలివేళిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వే బ్రిడ్జి, అదనపు గిడ్డంగి ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరగా తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా డిసిఒకు సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సక్రమ నిర్వహణకు సహకార, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, పౌర సరఫరాల సంస్థ డి యం అర్జున్ రావు, డీఎస్ఓ అంకయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహాదేవుని రథోత్సవం





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉదయం రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు దేవాదాయ ధర్మాదాయ శాఖా సహాయ కమిషనర్, చీఫ్ ఫెస్టివల్ అఫిసర్ కోవూరు జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు భక్తులు తండోపతండాలుగా వచ్చి రథం లాగే కార్యక్రమంలో పాల్గొని శివనామ స్మరణలతో మారొమ్రోగించారు. మూలాపేట పుర వీధులలో శ్రీ స్వామి అమ్మవార్ల రథోత్సవం మేల తాళలు, మంగళ వాయిద్యాముల, బ్యాండు మేళాలు నడుమ గట్టి పోలీసు బందోబస్తు మధ్య అత్యంత వైభవంగా కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయ కర్తలుగా ఆల్తూరు గిరీష్ రెడ్డి లతమ్మ దంపతులు వ్యవహరించారు అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ఆలయ అధికారులు సిబ్బంది నిరంతరం భక్తులకు ఏటువంటి ఇబ్బంది కలగకుండా చూశారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులు ఫిబ్రవరి 25నుంచి మార్చ్ 31వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ఫీజు ఓసీ, బీసీ విద్యార్దులకు 150 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్దులకు 75 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ప్రవేశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు, ఇతర వివరాల కొరకు 6300603066 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.

## రైతు సేవ కేంద్రాలు తెరిచారు..

# మాయిచ్చర్ మిషన్లు మరిచారు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వాస్తవ పరిస్థితులను వ్యవసాయ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారులకు బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా నెల్లూరు జిల్లాలో పర్యటించి ఆర్ఎస్కేలను ప్రారంభించి వెళ్లారు. ఆయన నిర్వహించిన సమీక్ష సమావేశంలో వెంటనే ప్రతి ధాన్యం రైతు నష్టపోకుండా చూసే బాధ్యత సివిల్ సప్లై అధికారులదని చెప్పి వెళ్లారు. పౌర సరఫరాల సంస్థ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుస్తూ ఉన్న ధాన్యం తేమ శాతాన్ని నిర్ధారించే పరికరాలను మాత్రం ఆర్ఎస్కేలలో అందుబాటులో ఉంచలేదు. వ్యవసాయ శాఖ అధికారులకు సంబంధం లేకపోయినా చొరవ తీసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులు నష్టపోకుండా చూడాలని వ్యవసాయ అధికారులకు మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. ధాన్యం విక్రయాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. కొంతమంది అధికారులు చర్యలు మిల్లర్లు లాభపడేలా ఉన్నాయి. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఆర్ఎస్కేలను సంపూర్ణంగా ప్రారంభించి రైతులను ఆదుకోవాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో రమేష్‌తో పాటు బీజేపీ నేతలు నరాల సుబ్బారెడ్డి, కంచర్ల నారాయణ యాదవ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల స్ఫూర్తితో సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

## సరికొత్త నమూనాలను ఆవిష్కరించాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, సరికొత్త నమూనాలను ఆవిష్కరించాలని, తమ మేధస్సుతో సమాజానికి అవసరమైన పరిశోధనలతో కొత్త అంశాలను రూపొందించాలని ఆత్మకూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు, కరటంపాడు మాజీ సర్పంచ్, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు సూచించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం కరటంపాడులోని జికెఎన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇ.మాలకొండరావు పర్యవేక్షణలో సైన్స్ ఉపాధ్యాయులు పి.మణి, డి.మాధవి, కటారి స్నేహకుమార్‌ల ఆధ్వర్యంలో సామాన్యశాస్త్ర పితామహుడు, ప్రముఖ శాస్త్రవేత్త సి.వి.రామన్ జయంతి సందర్భంగా సైన్స్‌డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. అతిథిగా ఈపాఠశాలకు కోట్లాదిరూపాయలతో మౌళిక వసతులు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దాత వేణుగోపాల్‌నాయుడు హాజరయ్యారు. తొలుత సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు రూపొందించిన వివిద ఎగ్జిబిట్‌ల ఎగ్జిబిషన్‌ను ప్రధానోపాధ్యాయుడు మాలకొండరావు ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించిన గార్లపాటి పరిశీలించి వాటిని తయారుచేసిన విద్యార్థుల మేధస్సును కొనియాడి ఆశీర్వదించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారుకావాలని ఆకాంక్షించి సైన్స్ ఉపాధ్యాయులు పి.మణి, డి.మాధవి, స్నేహకుమార్‌లను అభినందించారు. నమూనాల వివరాలను ఆయన విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు ప్రసంగిస్తూ నేటి ఆధునిక సమాజంలో సైన్స్, టెక్నాలజిలకు అత్యంత ప్రాదాన్యత పెరిగిందన్నారు. గతంలో శాస్త్రవేత్తలు రూపొందించిన తమ పరిశోధనలతో కనుగొన్న అంశాలు, పరికరాలతోనే నేటి సమాజంలో మానవమనుగడ కొనసాగుతుందన్నారు. నేటి విద్యార్థులకు కూడా ఆనాటి శాస్త్రవేత్తల స్ఫూర్తితో సరికొత్త ప్రయోగాలు చేసి నూతన పరికరాలను, యంత్రాలను, సాంకేతికతలను కనుగొని సమాజానికి అందించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు మాలకొండరావు ప్రసంగిస్తూ ఈపాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులతోపాటు ప్రయోగశాలలు, అంకితభావంతో బోధించే ఉపాధ్యాయబృందం, ప్రయోగాలకు సహకరించే సైన్స్ ఉపాధ్యాయులున్నారని, విద్యార్థులు తమవంతుగా తమ ప్రజ్ఞతో నూతన నమూనాలను ఆవిష్కరించాలని, భావి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని కోరారు. సైన్స్ ఉపాధ్యాయినిలు పి.మణి, డి.మాధవి, కె.స్నేహకుమార్‌లు ప్రసంగించారు. శాస్త్రీయదృక్పధంతో విద్యార్థులు తమ మేధస్సుకు పదునుపెట్టి పరిశోధనలు గావించాలని, శాస్త్రవేత్తలు కావాలని కోరారు. విద్యార్థుల్లో ఎంతో సృజనాత్మకత ఉంటుందని, వెలికితీసేందుకు ఉపాధ్యాయులుగా యత్నిస్తుంటామని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, ఉపాధ్యాయుల సహకారంతో, దాతల చేయూతతో, శాస్త్రవేత్తల స్ఫూర్తితో పరిశోధనలు, ప్రయోగాలు చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలను ఎంపికచేశారు. నమూనాల ప్రదర్శనలో కూడా ఉత్తమ ఎగ్జిబిట్‌లు రూపొందించిన విద్యార్థుల్లో విజేతలను ఎంపికచేశారు. విజేతలందరికీ అతిథి గార్లపాటి వేణుగోపాల్ నాయుడు చేతులమీదుగా బహుమతీప్రధానం గావించారు. ఈ సైన్స్‌డే, ఎగ్జిబిషన్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ నూర్జహాన్‌బేగమ్, ఎం.సత్యవతి, వి.విజయశ్రీ, డి.ప్రతాప్‌చక్రవర్తి, ఎస్.వెంకటరత్నం, పి.రజనీప్రియ, వి.పద్మ, జి.తిరుమల రెడ్డి, మల్లికార్జున, ఆర్.మాలకొండయ్య, పి.శైలజ, సురేష్, జిబాబూరావు, బోధనేతర సిబ్బంది ప్రసాద్, నాయబ్, రవికుమార్, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జేవీవీ క్యాలెండర్‌కు డాక్టర్ చిల్లూరు విరాళం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో జనవిజ్ఞానవేదిక నిర్వహించే సామాజికసేవా కార్యక్రమాల పట్ల సంతృప్తిచెందిన స్థానిక చిన్నపిల్లల వైద్యనిపుణు, మాజీ జెడ్పీటిసి మెంబర్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య వారికి తమవంతు సహకారంగా విరాళం అందజేశారు. జెవివి నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించేందుకు తనవంతుగా డాక్టర్ ఆదిశేషయ్య 15వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు హెచ్.హరికృష్ణ, మురళీకృష్ణ, ఒంటేరు మల్లికార్జున, మొహ్మద్ సాధిక్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. కావలి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

**అల్లూరు మండలం :** అల్లూరు-1, అల్లూరు-2, బీరంగుంట, నార్తుమోపూరు, సింగపేట, అల్లూరు-3, 4, గోగులపల్లి, గ్రద్దగుంట, ఇస్కపల్లి-1,2 ఇందుపూరు, పురిణి

**బోగోలు మండలం :** బోగోలు-1, కడనూతల, జువ్వలదిన్నె, జెపి గూడూరు, ఎనుగులబావి, నాగులవరం, ముంగమూరు, కోవూరుపల్లి, బోగోలు-4, బిట్రగుంట, తాళ్లూరు.

**దగదర్తి మండలం :** బోడగుడిపాడు, చెన్నూరు, దగదర్తి, ధర్మవరం (మనుబోలుపాడు), దామవరం (కేకే గుంట), దుండిగం, కాట్రాయపాడు, వెలుపోడు, ఉలవపాళ్ల, శ్రీరామపురం (పెద్దపుత్తేడు), తడకలూరు, తురిమెర్ల, కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# జనరంజకంగా రాష్ట్రప్రభుత్వ బడ్జెట్

## సూపర్‌సిక్స్ అమలుకు అద్దంపట్టిన బడ్జెట్ : తుమ్మల



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నివర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీలిచ్చిన సూపర్‌సిక్స్ పథకాల అమలుకు అద్దంపట్టిందని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాలు, అన్నిప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని అన్నిరంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులను కేటాయించారని, సంక్షేమఫలాలకోసం ఎదురుచూస్తున్న ప్రజల ఆశలు తీర్చే బడ్జెట్ అని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడేది కూటమిప్రభుత్వం అని ఈ బడ్జెట్ రుజువుచేసిందని ఆయన పేర్కొంటూ అన్నిశాఖల నిధుల కేటాయింపు సంతోషదాయకంగా ఉందని, వ్యవసాయం, విద్య,వైద్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

## మహిళాభ్యుదయం లక్ష్యంగా బడ్జెట్ : పులిమి



రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళాభ్యుదయానికి బాసటగా ఉందని రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి పేర్కొన్నారు. అన్నిరంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల సంక్షేమానికి కూడా పెద్దపీట వేశారని, అధికంగా నిధులు కేటాయించారని, తల్లికివందనం ,మహిళలకు ఆర్థికసాయం తదితర పథకాల అమలుకు పెద్దఎత్తున నిధుల కేటాయింపు సంతోషకరంగా ఉందని శైలజారెడ్డి పేర్కొన్నారు. ఈబడ్జెట్ రాష్ట్రంలోని మహిళావికాసానికి వారధిగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

## ప్రజల ఆశలవారధి కూటమి ప్రభుత్వం : శ్రీధర్




రాష్ట్రంలోని ప్రజల ఆశలు, ఆశయాలకనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అందుకు అద్ధంపడుతుందని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలెంతగా గగ్గోలు పెట్టినా జ్రాదరణ మేరకు ఉన్న ఈబడ్జెట్ వారి నోటికి తాళాలు వేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారని, అన్ని కార్యక్రమాల అమలుకు బడ్జెట్‌లో అధికంగా ప్రాధాన్యతక్రమంలో నిధుల కేటాయింపులు జరిగాయని, శుభదాయకం, సంతోషకరమని, అన్నివర్గాల ప్రజలు సంబరపడే బడ్జెట్ అని శ్రీధర్ పేర్కొన్నారు.

## ప్రజాపక్షం కూటమి ప్రభుత్వం : గార్లపాటి



9నెలల పాలన, నేటి బడ్జెట్ కూటమిప్రభుత్వం ప్రజాపక్షంగా రుజువైందని, మాజ ఉపమండలాధ్యక్షుడు, రైతునాయకుడు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పాలనాదక్షత, అపూర్వ అనుభవం, దూరదృష్టి ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపును ఇనుమడింపజేసిందని ఆయన పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అన్ని రంగాలకు పెద్ద పీటవేశారని, అధికంగా నిధుల కేటియించారని, సూపర్‌సిక్స్ కార్యక్రమాలకు నిధులు కేటాయించారని, అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాధించే దిశగా దూరదృష్టితో వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం అందరి ఆశనలకనుగుణంగా బడ్జెట్ రూపొందించారని వేణుగోపాల్‌నాయుడు పేర్కొన్నారు.

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

## అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా నిధులు


కుడుముల సుధాకర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని, కూటిమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్నిప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా శాఖలవారీగా నిధులను అధికంగా కేటాయించారని, అన్నిరంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, సీనియర్ బిజెపి నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టి సాగునీటి రంగానికి, ప్రాజెక్టులకు అధికంగా నిధులు విడుదల చేయడం అత్యంత శుభపరిణామమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాలకు నిధుల కేటాయింపు అందరినీ ఆనందపరిచేలా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశలకనుగుణంగా, కేంద్రంనుండి అధికంగా నిధులురాబట్టేలా, అందుకు రాష్ట్రవాటా సమకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధుల కేటాయింపు చేశారని కుడుముల పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ పథకాల అమలుకు కూడా ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లికివందనం, రైతుసాయం, మహిళా సంక్షేమం, వారిక చేయూత, తదితరాలకు నిధుల కేటాయింపు జరిగిందని, తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా శాశ్వత ప్రాతిపదికన బడ్జెట్ రూపొందించారని, ఈపరిణామం భవిష్యత్తులో దేశంలోనే రాష్ట్రం అభివృద్ధిపథంలో పయనింపజేసేలా ఉందంటూ ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఐఏఎస్ శ్రీధర్ బాబుకి ఘన సన్మానం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలోని పలువురు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది శుక్రవారం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు వీడ్కోలు సభను ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన రైతులకు చేసినటువంటి సేవలను కొనియాడారు. అంతేకాకుండా శ్రీధర్ బాబు చేసిన మంచి పనులను గుర్తుకు తెచ్చారు. అద్దంకి శ్రీధర్ బాబు రైతులకి గత 2 సంవత్సరాల కాలంలో ఎటువంటి పెనాల్టీ లేకుండా అధికంగా పండించిన పొగాకును అమ్మించుట ద్వారా దాదాపు రైతులకు 100 కోట్లు పైగా లాభం చేకూర్చారని అలాగే పొగాకు చూరను వేలం ప్రక్రియ ద్వారా అమ్మించి, పొగాకు అమ్మకాలు రైతుల అకౌంట్లోకి 15 రోజుల నుండి 8 రోజులుకు తగ్గించి వారి అకౌంట్లోకి జమ చేసే విధంగా చర్యలు చేపట్టారు. పొగాకు రైతులకు కావలసిన ఇతర ఇన్పుట్స్ సకాలంలో అందించడం, రైతు బ్యారన్ ఇన్సూరెన్స్ 2 లక్షల నుండి 6 లక్షల వరకు, పర్సనల్ ఇన్సూరెన్స్ 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెంచడం, వివిధ కార్యక్రమాలు చేపట్టారు పొగాకు బోర్డు ఆధునీకరణకై సుమారు కోటి యాభై లక్షలు రూపాయలలో డీసీ పల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని ఆధునీకరణ చేపట్టడం జరిగింది.

## రైతుల అభివృద్ధికి బోర్డు కృషి చేస్తుంది

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పొగాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని, రైతులు అడిగిన ప్రతి రైతు అభ్యర్థనను అన్నిటినీ పరిష్కరించి రైతులు సంతోషంగా ఉండేటట్లు పొగాకు రైతుల అభివృద్ధికి పొగాకు బోర్డు ఎల్లవేళలా కృషి చేస్తుందని గత 4 సంవత్సరాలుగా పొగాకు రైతులకు మంచి ధరలు ఇప్పించడంలో పొగాకు బోర్డు తన వంతు కృషి చేసిందని పొగాకు రైతులు అందరూ గత 7 సంవత్సరాల కాలములో అన్ని విధాలుగా సహాయ సహకారాలు తనకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి (ఆక్షన్స్) కేవీ రామాంజనేయులు, డీసీ పల్లి వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, పొగాకు బోర్డు సిబ్బంది, రైతు నాయకులు గాలి నరసప్పనాయుడు, ఆరికట్ల జనార్ధన్ పొగాకు రైతులు పాల్గొన్నారు.

# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, వెంకటాచలం మండలంలో 20 రైతు సేవా కేంద్రాల ద్వారా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. రైతులు తమ పంటను నేరుగా విక్రయించి కనీస మద్దతు ధరను పొందవచ్చు అని మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్ రెడ్డి తెలిపారు. గ్రామాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా వెంకటాచలం మండలంలోని కురిచెర్లపాడు, చవటపాలెం, నిడుగుంటపాలెం, ఇడిమేపల్లి, తిక్కవరప్పాడు, పూడిపర్తి, జివిఆర్‌పాలెం, వెంకటాచలం, అనికేపల్లి-1, అనికేపల్లి-2, కసుమూరు-1, కసుమూరు-2, కంటేపల్లి, కనుపూరు, చెముడుగుంట, కాకుటూరు, సర్వేపల్లి, ఈదగాలి, ఇస్కపాలెం గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ధాన్యం ధరలు, గ్రేడ్-ఏ వరి ధాన్యం రూ. 19,720/- (పుట్టికి) సాధారణ రకం వరి ధాన్యం రూ. 19,550/- (పుట్టికి) తమ గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి ధాన్యం విక్రయించండి. స్వల్పకాలిక వ్యాపారులకు కాకుండా, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి న్యాయమైన మద్దతు ధర పొందండి. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, లాభాలను మెరుగు పరుచుకోవాలని రైతులకు సూచించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని మద్దతు ధరతో లాభపడాలని కోరారు.

# వీఎస్‌యూలో సోలార్ డిహైడ్రేషన్ పై ప్రత్యేక కార్యక్రమం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విశ్వవిద్యాలయ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'సోలార్ డిహైడ్రేషన్'పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు స్ఫూర్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ కోఆపరేటివ్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే.బాలచందర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన సోలార్ డిహైడ్రేషన్ విధానం, ఉపయోగాలు వివరించారు. వివిధ కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, అల్లం, కరివేపాకు, క్యారెట్, బీట్రూట్, మామిడి మొదలైన వాటిని సోలార్ డిహైడ్రేషన్ ద్వారా ప్రాసెస్ చేయడం గురించి ప్రాక్టికల్ డెమో ప్రదర్శించారు. సోలార్ షెడ్డు నిర్మాణం, పెట్టుబడి, ఉత్పత్తి సామర్థ్యం, ప్రాసెసింగ్ విధానం వంటి అంశాలను వివరించారు. మార్కెట్ లేనప్పుడు మిగిలిపోయే టమాటాలు, నిమ్మకాయలు, అల్లం తదితర కూరగాయలను సోలార్ డిహైడ్రేషన్ ద్వారా నాణ్యత కోల్పోకుండా నిల్వ చేసే పద్ధతులను సూచించారు. డిహైడ్రేటెడ్ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసే విధానం, ప్యాకేజింగ్, అంతర్జాతీయ మార్కెటింగ్ వ్యూహాలు మరియు ఎగుమతికి అవసరమైన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రయోగాలకు ఉపయోగపడేలా ఒక సోలార్



డిహైడ్రేషన్ నమూనా మోడల్‌ను విశ్వవిద్యాలయానికి బహుకరించారు. అనంతరం, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె.సునీత బాలచందర్‌ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్. బి.సాయినాథ్, అధ్యాపకులు డాక్టర్ జె.నాగరాజు, షేక్ పర్వీన్ భేగం, డాక్టర్ భావన, డాక్టర్ పావని, డాక్టర్ శారద, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్ఐ క్రాంతి కుమార్ మెరుపు దాడులు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని గుళించర్ల పంచాయతీ పరిధిలో ఓ తెల్లరాయి యాడ్ నుండి అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న సైదాపురం పోలీస్ బృందం గుళించెర్లలోని ఓ యాడ్ యందు టిప్పర్‌కు లోడ్ చేస్తున్నటువంటి జేసీబీని పట్టుకున్నారు. తెల్లరాయి తీసుకెళ్లేటువంటి టిప్పరకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఎస్ఐ క్రాంతి కుమార్ టిప్పర్‌ను జేసీబీని సీజ్ చేశామని ఎస్ఐ తెలియజేశారు.

## ఇన్విజిలేషన్ విధులు బాధ్యతగా నిర్వహించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శనివారం నుండి జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వాహణ కొరకు నియమించి ఇన్విజిలేటర్లు పరిక్షా కేంద్రంలో బాధ్యతగా విదులు నిర్వహించాలని పరిక్షా కేంద్ర ఛీఫ్ సూపర్నెంట్, డిపార్ట్ మెంట్ అధికారులు ఎం.వాసు, పి.జమున కోరారు. వారు శుక్రవారం కళాశాల్లో ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు జరక్కుండా చూసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లు సూచించిన మార్గ దర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశా మన్నారు. ప్రతిగదికి సీసీ కెమేరాలు అమర్చడం జరిగిం దన్నారు. పరిక్ష కేంద్రానికి విద్యార్థులు అరగంటముందుగా చేరుకోవాలన్నారు. ఒక్కనిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించమన్నారు. ప్రశాంతగా పరిక్షలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## మార్చి 31 నాటికి పన్నులు వసూలు చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డివిజన్ పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలకు సంబంధించిన 35రకాల రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని ఆత్మకూరు డివిజన్ డిఎల్‌పీఓ నయిమ్ తాజ్ హుస్సెన్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఉదయగిరి, సీతారామపురం మండలాలకు సంబంధబంచిన కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీలకు సంబంధించిన అన్ని రకాల పన్నులు మార్చి 10వ తేదిలోపు 60శాతం, 31నాటికి నూరుశాతం పసూలు చేసి కేటాయించిన లక్ష్యాలు సాధించాలన్నారు. ప్రతి పంచాయితీలో వున్న చెత్తసంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువచ్చి వర్మీ కంపోస్టు తయారుకు చర్యలు చేపట్టాలన్నారు.

**వేలంపాటలు వాయిదా :** స్థానిక పంచాయితీ కార్యాయలయంలో శుక్రవారం జరగాల్సిన మరమ్మత్తులకు గురైన ఆటోలు, రిక్షాలకు సంబంధించి నిర్వహించాల్సిన వేలంపాటలను అనివార్యకారణాలపల్ల వాయిదా వేసినట్లు డిఎల్పీఓ తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ షేక్. ముర్తూజా హుస్సెన్, ఇన్‌చార్జ ఈవో పీఆర్డీ షేక్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## వాణిశ్రీ జడ్పీ హై స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో వాణిశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నేషనల్ సైన్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి, కొత్త ప్రయోగాలు వైపు వారిని ప్రేరేపించడమే సైన్స్ డే ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. అదేవిధంగా భౌతిక శాస్త్రంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి నోబిల్ ప్రైజ్ పొందిన గొప్ప వ్యక్తి సివి రామన్ అని తెలియజేశారు. విద్యార్థులు అందరూ సివి రామన్ స్ఫూర్తితో, సైన్స్‌లో కొత్త ప్రయోగాలు చేసి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి ఆకాంక్షించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు అద్భుతమైన పరికరాలు రూపొందించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## మంచి నీటి సమస్యను పరిష్కరించిన కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం 17వ వార్డు ఇందిరమ్మ కాలనీలో 9వ వీధిలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు లేక ఆ ప్రాంతం వారు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వారి ఆదేశాల మేరకు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో డిఈతో కలిసి ఇందిరమ్మ కాలనీకి వెళ్లి ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో.. ఆ సమస్యలను గుర్తించి సిబ్బంది ద్వారా పరిష్కరించడం జరిగింది. ఇక నుండి ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీటిని నిరంతరాయంగా సరఫరా జరుగుతుందని ఇక్కడ ప్రజలకు ఇబ్బంది ఏమి ఉండదని వారు భరోసాను కల్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి డీఈకి, సిబ్బందికి ఆ కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో..!

- సింగనపల్లి సచివాలయం అధికారుల తీరిది
- కరువైన ఉన్నతాధికారుల పర్యవేక్షణ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** అసలే కొండ ప్రాంతం. ఆ కొండ ప్రాంతానికి ఆనుకొని ఆ గ్రామం ఉంది. అక్కడే సచివాలయం కూడా నిర్మించారు. అధికారులు ఉన్నారు. అయితే ఆ అధికారులు ఆ సచివాలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో అంతుచిక్కని పరిస్థితి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ దుస్థితి నెలకొందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే మర్రిపాడు మండలంలోని సింగనపల్లి సచివాలయం అధికారుల పరిస్థితి. ఆ సచివాలయానిలో శుక్రవారం ఇద్దరు అధికారులు మాత్రమే దర్శనం ఇచ్చారు. డిజిటల్ అసిస్టెంట్, పంచాయితీ సెక్రటరీ మాత్రమే ఉన్నారు. ముందుగా డిజిటల్ అసిస్టెంట్ అధికారి ఉండగా, 11 గంటల పది నిమిషాలకు పంచాయితీ సెక్రటరీ హాజరయ్యారు. ఈ క్రమంలోనే మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, వీఆర్వో మాత్రం హాజరు కాలేదు. కారణమేంటని పంచాయితీ సెక్రటరీని అడగగా వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా పోలీసులు ఫీల్డ్ మీదికి వెళ్లారని చెప్పారు. అదేవిధంగా వీఆర్వో ఇన్చార్జి అయినందున ఎప్పుడు వస్తారు అనేది చెప్పలేమన్నారు. రైతు భరోసా కేంద్రంలో ఒక్కగానొక్క వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే కూర్చొని ఉండడం విశేషం. రైతు భరోసా కేంద్రంలో వెటర్నరీ అధికారి ఎందుకు ఉంటున్నాడో అర్థం చెప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులను కొంతమందిని విచారించగా ప్రతి ఒక్క అధికారి 11, 12 గంటలకు హాజరవుతారని, పాత సచివాలయంలో ఉన్నప్పుడు మాత్రం సమయానికి హాజరవుతూ ప్రజల సమస్యలను నెరవేర్చే వారని, నూతనంగా భవనంలోకి వెళ్ళినప్పటి నుంచి ఈ దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బందిని సమయానికి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, విడవలూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# కమనీయం.. శివపార్వతుల కళ్యాణం

## కితకిటలాడిన జానకి రామలింగేశ్వర స్వామి ఆలయం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలోని శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక చేపట్టారు. అనంతరం గ్రామానికి చెందిన భక్తులు దంపతులతో వచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు వేద పండితుల మంత్రోచ్ఛనాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలహాలు నడుమ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత కమనీయంగా సాగింది. భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్ శర్మ శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భర్త జన సందోహంతో నిండిపోయింది మరియు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కళ్యాణ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు పులిగుంట మధురెడ్డి, ఆలయ ట్రస్ట్ చైర్మన్ కూరపాటి దయాకర్ రెడ్డి, పి.మహేంద్ర రెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, రఘు, మదన్‌లు ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి తేపోత్సవం రాత్రి స్వామివారికి గజ వాహన సేవ గ్రామోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

## గురుకుల పాఠశాలలో జంగిల్ క్లియర్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం రెసిడెన్షియల్ పాఠశాల నందు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయగిరి ఎంపీడీవో అప్పాజీ ఆధ్వర్యంలో గండిపాలెం స్కూల్ నందు శానిటేషన్ యాక్టివిటీస్‌లో భాగంగా జెసిబి సహాయంతో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ సాయి తిరుమల హేచరీ నకిలీ సీడ్‌తో భారీ నష్టం

- ఆక్వా రైతులను మోసం చేసిన నకిలీ హేచరీ
- 100 ఎకరాల్లో నష్టపోయిన రైతులు
- సుమారు మూడు కోట్లు నష్టం ఉంటుందన్న ఆక్వా రైతాంగం
- జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- మీడియా వద్ద కన్నీళ్లు పెట్టుకున్న రెండు గ్రామాల ఆక్వా రైతులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నకిలీ సీడ్ వల్ల ఆక్వా రైతులు భారీ నష్టాన్ని చూశారు. అనుమతి లేని హేచరీ యాజమాన్యం నాసిరకమైన సీడ్ ఇవ్వడం వల్ల కోట్లలో నష్టం వచ్చింది. ఎంతో ఆదాయం చూడాల్సిన ఆక్వా రైతులు పెద్ద ఎత్తున ఆక్వా కల్చర్ నందు వీధులు పాలయ్యారు. అప్పులు చేసి ఆక్వా సాగు చేస్తే మోసపోయామని ఆ రైతులు మీడియా ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రధాన కారణం చేసిన హేచరీ సరఫరా చేసిన నకిలీ సీడ్. సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు, వెంకటాచలం మండలం పరిధిలో రైతులు నకిలీ సీడ్ గురించి వివరించారు. వారి మాటల్లోనే నష్టం ఇలా ఉంది. ప్రభుత్వ అధికారులు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. నియోజకవర్గ పరిధిలో నక్కల కాలువ వెంబడి ఆక్వా సాగు చేస్తున్న పోలం రాజు గుంట, నిడిగుంటపాలెం గ్రామాల ఆక్వా రైతులు తమ గోడు వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో నకిలీ రొయ్య పిల్లలను గణేష్ సాయి తిరుమల సరఫరా చేసిందని ఆక్వా రైతులు ఆరోపించారు.

100 ఎకరాల్లో మూడు కోట్లు నష్టం

## ఆత్మహత్యలే శరణ్యం అంటున్న ఆక్వా రైతాంగం

పోలం రాజు గుంట, నిడిగుంటపాలెం గ్రామాల ఆక్వా రైతులు 100 ఎకరాల్లో రొయ్య పిల్లలు వదిలారు. జిల్లాలోని రేబాల గ్రామంలో ఉన్నటువంటి గణేష్ సాయి తిరుమల హేచరి నుండి సుమారు 100 లక్షల పిల్లల సీడ్ కొనుగోలు చేశారు. నకిలీ సీడ్ అని తెలియక మోసపోయారు. లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి తల్లి రొయ్యలు కొనుగోలు చేసుకుని రొయ్యలు గుంటల్లో వదిలారు. రోజులు గడుస్తున్న ఉత్పత్తి మాత్రం మందగించింది. పెట్టుబడులు ఎక్కువైనాయి. ఖర్చు పెడుతున్నా రొయ్యలు ఎదుగుదల లేకుండా పోయింది. 70 రోజులకి ఆక్వా గుంటల్లో ఉన్నటువంటి రొయ్యలు చూసి ఆక్వా రైతులు గుండే తరుక్కుపోయింది. గత సంవత్సరం డిసెంబర్ నెలలో 100 ఎకరాల్లో ఆక్వా రైతులు ఈ నకిలీ సీడ్ వదిలారు. దువ్వూరు కోదండరామిరెడ్డి, సుబ్రహ్మణ్యం, జనార్ధన్, నందకుమార్ సింగ్, విజయ సేనారెడ్డి, సునీల్ ఇటువంటి ఎంతోమంది రైతులు నష్టపోయారు. శుక్రవారం కొంతమంది రైతులు ఆక్వాగుంటల్లో ఉన్న రొయ్యలు పట్టినారు. ఎంత ఆనందంగా ఉండాల్సిన ఆక్వా రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఫీడ్, కరెంటు, కెమికల్స్, లేబర్, సీడ్ ఇలా ఖర్చులు ఎంతో అయినాయి. చివరకు పట్టిన రొయ్యలు చూస్తే చివరకు కరెంట్ ఛార్జీలు కూడా రాలేదు. గుంటల్లో నుంచి బయటకు వచ్చిన రోజులు కౌంటు 275గా నిర్ధారణ అయింది. కేజీ రొయ్యలు వంద రూపాయలకు అమ్ముకున్నారు. నకిలీ సీడ్ సరఫరా చేసిన హేచరి నిర్వాకం వల్ల ఆక్వా రైతులు అప్పులు ఊబిలో కూరుకు పోయారు. 70రోజులపాటు సాగుచేసిన రొయ్యలు చిన్న చిన్నగా ఉండడంతో పెట్టిన పెట్టుబడులు ఆవిరి అయిపోయినాయి. నకిలీ సీడ్ గురించి జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ఆయన రైతుల పట్ల నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు ఆక్వా రైతులు ఆవేదన చేశారు. ఫిర్యాదు చేయండి చూస్తామంటూ అయినా ఫిర్యాదు చేసినంత మాత్రాన చర్యలు ఉంటాయా అనుకోవడం పొరపాటున ఆక్వా రైతులను ఉద్దేశించి అసిస్టెంట్ డైరెక్టర్ నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు ఆక్వా రైతాంగం కన్నీళ్లు పెట్టుకున్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలుస్తాము

## రెండు గ్రామాల ఆక్వా రైతులు

జిల్లా కలెక్టర్‌ను కలిసి నకిలీ సీడ్ సరఫరా చేసిన యాజమాన్యంపై ఫిర్యాదు చేస్తామని రెండు మండలాల ఆక్వా రైతులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆక్వా రైతులు మీడియాతో మాట్లాడారు. సీడ్ కొనుగోలుకు చెల్లించిన డబ్బులు వివరాలు, యాజమాన్యంతో మాట్లాడిన సంభాషణ, మత్స్యశాఖ అధికారి ఆక్వా రైతుల పట్ల మాట్లాడిన తీరు తదితర అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి న్యాయం కోరుతూ చర్యలకు విజ్ఞప్తి చేస్తామన్నారు.